## క్లుప్తంగా

### ఎమ్మెల్యే ధర్మారెడ్డి వాహనం తనిఖీ



ఆత్మకూరు: పరకాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి వాహనాన్ని మండలంలోని కటాక్షపూర్ ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ బృందం వాహనాన్ని తనిఖీ చేసింది. ఆదివారం రాత్రి సీఐ రవిరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయగా వారికి చల్లా సహకరించారు.

### పరామర్శ



ఐనవోలు: మండలంలోని నందనం గ్రామానికి చెందిన మన్మద మోహన్‌రావు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు మోహన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బుర్ర రాజశేఖర్, దేవదాసు, యాదగిరి ముఖ్య నాయకులు ఉన్నారు.

### రెడ్డి పరపతి సంఘం కమిటీ ఎన్నిక



ధర్మసాగర్ : ధర్మసాగర్ గ్రామ రెడ్డి పరపతి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నిమ్మ సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నిమ్మ బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్లా మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా గంకిడి దామోదర్ రెడ్డి, సభ్యులుగా పిన్నింటి సుదర్శన్‌రెడ్డి, బొల్లెద్ల పాపిరెడ్డి, చాడ వేణుగోపాల్‌రెడ్డి, బండ మాధవరెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, గంకిడి వెంకట్రాంరెడ్డి, చల్లా రాజిరెడ్డి, బొద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, బండ నిఖిల్‌రెడ్డి, చాడ మధుకర్‌రెడ్డి, తోకల చందర్ రెడ్డి, అదేవిధంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా తోకల జయపాల్‌రెడ్డి, సభ్యులుగా రావుల వెంకట్‌రెడ్డి,చాడ వెంకట్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, కృష్ణారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### పొన్నంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



ఎల్కతుర్తి: హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొలుగూరి రాజు అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగినప్పుడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం ఎక్కడైనా పోటీ చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తు పెట్టుకోవాలన్నారు. మా నాయకుడు పొన్నంకు హుస్నాబాద్‌లో ఇల్లు, ఓటు హక్కు ఉందని గుర్తుచేశారు. సమావేశంలో నాయకులు కోడూరి సరోజన, ముఖర్జీ, చిదురాల స్వరూప, చిట్టంపల్లి అయిలయ్య, మీస మహేష్, చిదురాల సురేష్ పాల్గొన్నారు.

### అనాథ పిల్లలకు రెస్టారెంట్‌లో విందు భోజనం

కాజీపేట: మొట్టమొదటి సారిగా రెస్టారెంట్‌లో అడుగిడిన అనాథ పిల్లల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. అమెరికాలో స్థిరపడిన అభిషేక్, శ్రావ్య కుమారుడు ఆవ్యాన్ మొదటి పుట్టిన రోజు వేడుకలను ఒయాసిస్ ఆశ్రమంలో అనాథ పిల్లల మధ్య ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సులక్ష్య సేవా సమితి ఆధ్వర్యంలో కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీ సమీపంలోని ఓ రెస్టారెంట్‌లో దాదాపు 50 మంది పిల్లలకు విందు భోజనం చేయించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్, సేవా సమితి అధ్యక్షుడు మండువ సంతోష్, కోడం వినయ్, సాయికిరణ్, మండల రవీందర్ రెడ్డి, భరత్, ఆశ్రమ ఇన్‌చార్జ్ ఒద్దిరాజ్ చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ మాదిగల చిరకాల ఆకాంక్ష

- ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ



ధర్మసాగర్: కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు

ధర్మసాగర్/ఐనవోలు/కమలాపూర్/ఆత్మకూరు : ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల ఆకాంక్ష అని ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 11న నిర్వహించే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గంగారపు శ్రీనివాస్, పుట్ట భిక్షపతి, బొడ్డు శాంతి సాగర్, ప్రదీప్ విక్రం, సునీల్, బాలరాజు, రవీందర్, రాజయ్య, సన్నీ, కిషోర్, కుమార్, ఆర్య, నాని, రమేష్, అక్షయ్, ఆకాష్, రాఘవేంద్ర, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. మహాసభను లక్షలాదిగా మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొక్కల నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం ఐనవోలు మండలంలోని సింగారం, నందనం, కక్కిరాలపల్లి, పంథిని, పెరుమాండ్లగూడెం, పున్నేలు, ఐనవోలు గ్రామాల్లో మాదిగలను చైతన్య పరుస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచార సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో బ



ఐనవోలులో..



ఆత్మకూరు : పెద్దాపురంలో..

రిగల వెంకటస్వామి, కల్పన మధుకర్, చంద్రమౌళి, సురేష్, ప్రభాకర్, శంకర్, నాగయ్య, మల్లయ్య, గట్టయ్య, శ్రీను పాల్గొన్నారు. కమలాపూర్‌లో నిర్వహించిన ప్రచారంలో విశ్వరూప మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు చిలువేరు సంపత్, వేల్పుగొండ భద్రయ్య, రాజు, మహేందర్, భిక్షపతి, రమేష్, పాల్గొన్నారు. ఆత్మకూరు మండలంలోని పెద్దాపురంలో రవి, ప్రశాంత్, స్వామి, కిరణ్, సురేష్, రాజు, యాదగిరి, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతోంది



మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్

కమలాపూర్ : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతోందని, మహిళలు, యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నారని పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. ఆదివారం సాయంత్రం కమలాపూర్ మండలంలోని ఉప్పల్‌లో మహిళలతో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు మారపెల్లి మహేష్ ఆధ్వర్యంలో సుమారు 300 మందికి పైగా మహిళలు, యువకులు ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ప్రణవ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. నిత్యం వందల మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ స్కీంలను పక్కాగా అమలు చేస్తారని తెలిపారు. డిసెంబర్ 3న అటు రాష్ట్రంలో, ఇటు హుజూరాబాద్‌లో కాంగ్రెస్ గెలువబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండపు చరణ్‌పటేల్, నాయకులు పత్తి కృష్ణారెడ్డి, బాలసాని రమేష్‌గౌడ్, దేశిని అయిలయ్యగౌడ్, తౌటం రవీందర్, కొండ రమేష్, పోడేటి భిక్షపతి, విష్ణుదాసు వంశీధర్‌రావు, పోతిరెడ్డి ఓదెలు, కొండపాక మనీష్, హనుమాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



శాయంపేట : మండలంలోని నర్సింహులపల్లి, అప్పయ్యపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో ఎండీ.అంజద్ పాషా, కృష్ణ, పంజాల కమలాకర్, రాజిరెడ్డి, సుధాకర్, మొగిలి, పెండెం నాగరాజు, యువరాజులతో పాటు 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చల్ల చక్రపాణి, నాయకులు పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిందం రవి, మారెపల్లి రవీందర్, దుబాసి కష్ణమూర్తి, డిటిరెడ్డి, బాసాని శంకర్, నాగేశ్వర్ రావు, రమేష్, చిరంజీవి, అశోక్, శివాజి, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ: వరంగల్ 19వ డివిజన్ కాశిబుగ్గకు చెందిన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకుడు భూక్య మోతీలాల్ నాయక్.. తన అనుచరులతో కలిసి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి కాంగ్రెస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

## 'చల్లా'కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు



పరకాల : బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నడికూడ : బీజేపీలో చేరుతున్న చౌటుపర్తి యువత

పరకాల: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను చిన్నచూపు చూసే బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మండలంలోని మల్లకపేట బీఆర్ఎస్ నాయకుడు బొజ్జం శ్రీనివాస్‌తో పాటు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం మొలుగూరి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహంకారపూరిత ఎమ్మెల్యే చల్లాకు ప్రజలు తగిన చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుమాల కిషోర్, నగేష్, రామకృష్ణ, రాజు, జస్వంత్, అనిల్, హరికృష్ణ పాల్గొన్నారు.

నడికూడ: మండలంలోని చౌటుపర్తికి చెందిన యువకులు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.అనంతరం భిక్షపతి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో నాయకులు, ఉద్యమకారులు భారీగా బీజేపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చూపు కాంగ్రెస్ వైపు



నడికూడ: ప్రజల చూపు కాంగ్రెస్ వైపు అని పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కంఠాత్మకూర్‌కు చెందిన మాల సంఘం నాయకుల 37 కుటుంబాలు, మండలంలోని పులిగిల్లకు చెందిన బేతూ రవి, నల్ల రఘుపతి రెడ్డి, మొకిడి సుమన్, నల్ల బుచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా, రేవూరి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, బైరపాక భద్రయ్య, మోహన్ రావు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌లో అధిక ఫీజులను నియంత్రించాలి




సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

విద్యారణ్యపురి: హనుమకొండ నగరంలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజులను నియంత్రించి, అలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హనుమకొండలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఎలాంటి అనుమతులు లేకున్నా నడుస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు విన్నవించినా, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా స్పందించడం లేదని శ్రీకాంత్ విమర్శించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, నవ్య, సంధ్య, ప్రవళిక, అనూష, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల ఇంటింటా ప్రచారం



కాజీపేట: కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాజీపేట పట్టణంలో కార్యకర్తలు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీలపై ప్రజలకు భరోసా కల్పిస్తూ పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎండీ.అంకూస్, గుంటి కుమారస్వామి, అరూరి సాంబయ్య, భరత్, కాసు ఇన్నారెడ్డి, కొండా శివ, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సంగీత విభావరి



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, గాయకులు

హన్మకొండ కల్చరల్: కరోకే క్లబ్ ఆధ్వర్యంలో నూతన గాయనీ గాయకులను పరిచయం చేస్తూ కాజీపేట్‌లోని సిద్ధార్థనగర్‌లో లెట్స్ సింగ్ టుగెదర్ కార్యక్రమం ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సన్‌కూల్ ప్రొడక్షన్ అధ్యక్షుడు సన్నీ పుల్ల నేతృత్వంలో జరిగిన సంగీత విభావరి కార్యక్రమం అలరించింది. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఎస్సై రావెళ్ల రామారావు, గాయనీ, గాయకులు రాజు, జూస్‌పాల్ సింగ్, విజయ్‌కుమార్, రవికుమార్, నాగేందర్, రామనర్సింహస్వామి, సుధాకర్, రామ్మూర్తి, రమ, సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్, గిటార్ ప్లేయర్ కందుల పాండు, జాఫర్, జగన్నాథ చార్యులు, సాగంటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డితోనే యువతకు ఉపాధి

మామునూరు: యువతకు ఉపాధి చల్లా ధర్మారెడ్డితోనే సాధ్యమని ఆదర్శనగర్ యూత్ విభాగం నేత పసునూరి ప్రవీణ్ (టోనీ), ఆదర్శనగర్ ఇన్‌చార్జ్ తరగల ప్రసాద్ అన్నారు. వరంగల్ 17వ డివిజన్ ఆదర్శనగర్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో కలిసికట్టుగా పనిచేసి చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హనుమాన్ల రంజిత్‌రెడ్డి, సుంకు శ్రీకాంత్, ఎస్‌కే.గౌస్, కాసర్ల సందీప్, రాకేష్, సురేష్, సమీర్, సాయి, రియాజ్, ఇర్ఫాన్, విజయ్ తదితర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదాముల్లో ఎక్సైజ్ తనిఖీలు



కాజీపేట అర్బన్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం నిల్వలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హనుమకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రామకృష్ణ తెలిపారు. ఈమేరకు హనుమకొండ ఎక్సైజ్ పరిధిలోని హసన్‌పర్తి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లోని రైస్ మిల్లులు, కోళ్ల పారాల గోదాములను ఆదివారం తనిఖీ చేశారు. అక్రమ మద్యం నిల్వలపై సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబర్ 18004252523, హనుమకొండ ఎక్సైజ్ ఎస్‌హెచ్ఓ 87126 59029 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్‌దే విజయం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

వేలేరు : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు.ఆదివారం మండలంలోని షోడాషపల్లిలోని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు వ్యక్తిగత ఎజెండా లేదని, ప్రజాసేవకే పూర్తి సమయం కేటాయిస్తానని తెలిపారు. నూతనంగా ఏర్పడిన మండలాల్లో సంవత్సరం లోపు మండల కాంప్లెక్స్‌లు నిర్మిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకం పూర్తి చేసి సాగునీరు అందజేస్తానని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య చేసిన అభివృద్ధిని కొనసాగిస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే రాబోతుందని, అన్ని వర్గాల సంక్షేమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కడియం శ్రీహరి గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్లు ఆవాల రాధిక రెడ్డి, మునిగాల సరోజన, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి



దామెర : బీఆర్ఎస్‌లో చేరుతున్న పులుకుర్తి బీజేపీ నాయకులు

ఆత్మకూరు: దేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్‌గా నిలిచిందని, ఏ సర్వేలు చేసినా తెలంగాణకు మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరేనని వస్తున్నాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని కటాక్షపూర్, హౌజ్ బుజుర్గ్, నీరుకుళ్ల, పెంచికలపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, సర్పంచ్‌లు మచ్చిక యాదగిరి గౌడ్, ఎస్‌కే రబీ యాబి హుస్సేన్, అర్షం బలరాం, కోరె లలిత నా యకులు దుంపల బుచ్చిరెడ్డి, కేశవరెడ్డి, రాజస్వామి, రవి యాదవ్, సుమన్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో భారీ చేరికలు**

దామెర: వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు. మండలంలోని ఊరుగొండలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మండలంలోని పులుకుర్తి, ఊరుగొండ, దమ్మన్నపేట్, గీసుకొండ మండలం విశ్వనాథపురం, మనుగొండ, పరకాల మండలం వెల్లంపెల్లి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువాకప్పి వారిలో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం శుభపరిణామంగా అభివర్ణించారు. చేరిన వారిలో ఊరుగొండ యాదవ సంఘానికి చెందిన 20 మంది, కాంగ్రెస్ వార్డు సభ్యులు లకిడె మౌనికలక్ష్మణ్, పులుకుర్తికి చెందిన 25 మంది బీజేపీ నాయకులు, విశ్వనాథపురానికి చెందిన 19 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మనుగొండ రజక సంఘం సభ్యులు 100 మంది, వెల్లంపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ బండారి నారాయణతో పాటు పలువురు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## యువత ముఖ్యపాత్ర పోషించాలి



మాట్లాడుతున్న అనిల్ కుమార్

నడికూడ : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విజయంలో యువత ముఖ్యపాత్ర పోషించాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్‌కుమార్ అన్నారు.ఆదివారం మండలంలోని చర్లపల్లిలో బీఆర్ఎస్ యూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి ఎమ్మెల్యే ధర్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రతి ఓటరుకు వివరించే విధంగా యువత సమాయత్తం కావాలని అన్నారు. కార్యక్రమంలో నందికొండ గణపతి రెడ్డి, జయపాల్ రెడ్డి, పోచంపల్లి రఘుపతి, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

- ప్రొఫెసర్ కోదండరాం



సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం

ఎల్కతుర్తి: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదన్నరేళ్లు సీఎంగా కొనసాగిన కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలకు వ్యతిరేకంగా గత కొన్నేళ్లుగా పోరాటం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈసారి తాము కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనేక మంది ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో ఒక ప్రజాస్వామిక పాలన తీసుకొచ్చేందుకు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తాము ఒక ఎజెండా ప్రతిపాదించడంతో దానికి కాంగ్రెస్ సానుకూలంగా స్పందించిందన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం పనిచేయడానికి కాంగ్రెస్ సానుకూలంగా స్పందించడంతో ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ పాపిరెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ వీరన్ననాయక్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రంగయ్య, కవ్వ లక్ష్మారెడ్డి, జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, డాక్టర్ ఎదుపురం తిరుపతి పాల్గొన్నారు.

## 'ఐఓబీ'లో విజిలెన్స్ వారోత్సవాలు

హన్మకొండ: విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఆదివారం ఉదయం వాకథాన్ నిర్వహించారు. ఐఓబీ ప్రాంతీయ కార్యాలయం వద్ద వాకథాన్ కార్యక్రమాన్ని ఐఓబీ రీజినల్ మేనేజర్ నారాయణప్రసాద్ నాయక్ ప్రారంభించగా, ఐఓబీ పలు బ్రాంచుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణప్రసాద్ మాట్లాడుతూ అవినీతిపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన ఉంటే అవినీతి రహిత భారతాన్ని నిర్మించుకోవచ్చని అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సూచనల మేరకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఆధ్వర్యంలో 'అవినీతికి స్వస్తి చెబుదాం.. జాతి సేవకు అంకితం అవుదాం' అనే ఇతివృత్తంతో మూడు నెలలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు ఫర్వేజ్, సంతోష్ కుమార్, కల్యాణ సుందరం, సీనియర్ మేనేజర్లు, బ్రాంచి మేనేజర్లు, మేనేజర్లు, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.